కీసరగుట్టలో అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు

కీసర, మార్చి 29; కీసరగుట్టలో పోచమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ అమ్మ వార్ల విగ్రహ, నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 31 వరకు కీసరగుట్టలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలను వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహిస్తున్నారు. శుక్రవారం వేదపండితులు విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా, నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, అల్లాదుర్గం ఆంజనేయులు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా వంశీకృష్ణ

రామంతాపూర్, మార్చి 29 : రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బోరంపేట వంశీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సీనియర్, మహిళా, యువ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

రంగస్థల కళాకారులను గౌరవించుకోవాలి

వనస్థలిపురం, మార్చి 29: రంగస్థల కళాకారులను గౌరవించుకోవాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార అన్నారు. వనస్థలిపురంలో శక్రవారం రంగస్థల నటుడు, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ మల్లాది గోపాల కృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగస్థలం మన ప్రాచీన కళ అన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

- ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- నియోజకవర్గంలో పలుచోట్ల పర్యటన

చర్లపల్లి, మార్చి 29 : నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చర్లపల్లి డివిజన్ చక్రీపురం, టీచర్స్ కాలనీ, మారుతీ నగర్, గాంధీనగర్, సోనియాగాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా కాలనీల్లో డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్ గౌడ్, డప్పు గిరిబాబు,వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆశోక్ ముదిరాజ్, శ్రీశైలం, శ్రీనివాస్‌నాయక్, మహేందర్, కనకయ్య, శ్రీకాంత్ రెడ్డి, బాల్‌నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం.. : ఎమ్మెల్యే

రామంతాపూర్/కాప్రా : డివిజన్ పరిధిలోని శ్రీరమణపురం కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే మురికి నీటి కాల్వ తెగిపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాలనీలో సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. కాలనీ సెక్రటరీ జీబీ సాయి, రత్నాకర్, ప్రతాపరెడ్డి, చిన్నారెడ్డి, లక్ష్మారెడ్డి, స్వర్ణజ్యోతి, నరేశ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

చక్రీపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



చర్చికాలనీలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి, క్రైస్తవులు

రంజాన్ మాసంలో దుకాణాలు తెరిచి ఉంచాలని డీసీపీకి వినతి

నియోజకవర్గంలో పలు దుకాణాలను త్వరగా మూసి వేస్తున్నారని, రంజాన్ సందర్భంగా ఉపవాసాలు చేసే ముస్లిం సోదరులు ఇబ్బందులు పడుతున్నారని మరికొంత సమయం తెరిచి ఉంచాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం మల్కాజిగిరి ఏసీపీ పద్మజకు విన తిపత్రం సమర్పించారు. స్పందించిన ఏసీపీ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలోఉప్పల్ బీఆర్‌ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బద్రోద్దీన్, మహమ్మద్ అలీ, నవాజ్, గౌరవ్, చావ్లా, జావెద్ పాల్గొన్నారు.

గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

శ్రీరమణపురంలో చర్చిలో శుక్రవారం నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.క్రైస్తవ సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ గుడ్ ఫ్రైడే అని అన్నారు. శత్రువును సైతం ప్రేమతో క్షమించాలన్నారు.

ఆకట్టుకున్న 'సూర్యోదయం' నాటక ప్రదర్శన

నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మల్లాపూర్, మార్చి 29 : తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో శివ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ పోచమ్మ ఆలయం వద్ద సూర్యోదయం 1215వ సందేశాత్మక నాటకాన్ని ప్రదర్శించారు. రక్త కన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల వెంకట కృష్ణమోహన్ రచన, నటన దర్శకత్వం వహించిన ఈ నాటకంలో నటీనటులు తమ ప్రదర్శనతో చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవిరెడ్డి రామకోటేశ్వర్‌రావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. నటవర్గం మాడుగుల కృష్ణమోహన్, సహజ నటి చంద్రకళ బిరుదు గ్రహీత జి. మను ప్రియ, రామాయణం సత్యనారాయణ, ఎంవీఎస్ ఫణిందర్, ఎంవీ సాయి పవన్, పరమేశ్వరచారి, జోగారావు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ..

నేరేడ్‌మెట్, మార్చి 29: ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు నగలు, నగదు అపహరించిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వినాయకనగర్ డివిజన్ సంతోషిమానగర్‌లో నివాసం ఉంటున్న సీతారామ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 23న ఆంధ్రప్రదేశ్‌లోని అంబాజీపేటకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన దుండగులు దానిని పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. చోరీ జరిగిందని గుర్తించిన స్థానికులు వెంటనే డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

అయితే ఇంటి యజమాని హైదరాబాద్‌కు వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇంట్లోని 12 తులాల బంగారు నగలు, కొంత నగదు చోరీకి గురైనట్లు ఇంటి యజమాని ఫోన్ ద్వారా తెలిపారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో దుండగులు చోరీలకు పాల్పడే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై కేసు

మేడ్చల్, మార్చి 29: మేడ్చల్ మున్సిపాలిటీలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్‌పై ఉద్యోగిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మున్సిపాలిటీ సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో అవినీతి జరిగినట్టు ఆడిట్‌లో అధికారులు గుర్తించారు. దాదాపు రూ. 25 లక్షలు ఆ విభాగంలో గల్లంతయినట్టు తేలింది. సిటిజన్ సర్వీసెస్ సెంటర్‌కు నగదు రూపంలో వచ్చే నిధులను మాయం చేశారు.

ఆడిట్‌లో గుర్తించిన వెంటనే దాదాపు 70శాతం మేరకు నిధులను రికవరీ చేసినట్టు సమాచారం. కాగా, మున్సిపాలిటీ అధికారులు నిధుల గోల్‌మాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సిటిజన్ సర్వీసెస్ సెంటర్‌ను నిర్వహించే ఉద్యోగిపై కేసు నమోదు చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం నేరం..

సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న పోతాయిపల్లిలోని న్యూ కాలనీ అసోసియేషన్ సభ్యులు

శామీర్‌పేట, మార్చి 29 : బహిరంగ ప్రదేశాలు, కాలనీ పరిసరాల్లో చెత్తాచెదారం వేయడం నేరమని తూంకుంట మున్సిపాలిటీ 15వ వార్డు పోతాయిపల్లి న్యూ కాలనీ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. కాలనీ పరిధిలోని చెత్తా చెదారం వేయడాన్ని నిషేధిస్తూ శుక్రవారం పలు ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హరిబాబుగౌడ్, న్యూ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు గోపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అరుణ్‌నాయక్, కోశాధికారి విజయ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 29: ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతి ఏటా అందించే ప్రతిభా పురస్కారాల ప్రదానంలో భాగంగా ఈ ఏడాది ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని మధుజ్యోతికి అందజేశారు. ఆమె తెలుగులో ఎంఏ, పీహెచ్‌డీ, తమిళం, అనువాదంలో పీజీ డిప్లొమాలు పూర్తి చేశారు.

పరిశుభ్రత... ప్రజారోగ్యమే ధ్యేయం

- జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

చెత్త సేకరణపై సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, మార్చి 29: పరిశుభ్రత... ప్రజారోగ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నామని జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం శానిటేషన్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని, ఇంటికి వచ్చే ఆటోరిక్షాలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి వేయాలని సూచించారు. చెత్తను సేకరించటంతోపాటు హైపోక్లోరైట్ పిచికారి, ఫాగింగ్ చేస్తున్నామని, పరిశుభ్రమైన నగరంలా జవహర్‌నగర్‌ను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. పనుల్లో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం చెత్తను సేకరించే పద్ధతులను మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

కార్యక్రమంలో పాల్గొన్న ఫాదర్ ప్రభాకర్, కార్యదర్శి స్వామిదాస్, తదితరులు

మేడ్చల్, మార్చి 29 : మేడ్చల్ పట్టణంలోని వివిధ చర్చిల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సామూహిక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు ప్రజల పాప పరిహారం కోసం చేసిన ప్రాణ త్యాగాన్ని గుర్తుకు చేసుకుంటూ ఆరాధన చేశారు. అనంతరం మత పెద్దలు క్రీస్తు సందేశాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి సీఎస్ఐ చర్చిలో జరిగిన ఆరాధనలో ఫాదర్ ఎంజే ప్రభాకర్, కార్యదర్శి స్వామిదాస్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సభ్యులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

సమాజం.. ధర్మమార్గంలో పయనించాలి

జవహర్‌నగర్, మార్చి 29: సమాజం ధర్మమార్గంలో పయనించాలని, మానవుడు కావాలని చేసే తప్పులకు కాలమే శిక్ష విధిస్తుందని మరానాత బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డీఎన్ రాజు అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం మరానాత బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్ నుంచి శాంతినగర్ వరకు శిలువతో క్రిస్టియన్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు మార్గమే ప్రపంచాన్ని గెలిచిందన్నారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు.

బీజేపీ మహిళా మోర్చా సమావేశం..

సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల జమున

మల్లాపూర్, మార్చి 29 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శశికళ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున హాజరై మాట్లాడారు. మహిళలంతా ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, మునిగంటి అనూషరామ్‌ప్రదీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

శామీర్‌పేట, మార్చి 29 : తూంకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు జరుగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6 గంటలకు ధ్వజస్తంభ, మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, సాయంత్రం 4 గంటలకు పుట్ట బంగారానికి పోవడం, 5గంటలకు గంగకు పోవుట, ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామి వారి కల్యాణం, 11 గంటలకు అగ్నిగుండాలు, గొలుసులు తెంపే కార్యక్రమాలతో పాటు అన్నదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

మహిళ అదృశ్యం

కేతావత్ అంజలి (ఫైల్)

నేరేడ్‌మెట్,మార్చి 29: మహిళ అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడ్‌మెట్ సీబీఎన్ కాలనీలో నివాసం ఉంటున్న గృహిణి కేతావత్ అంజలి(21) ఈనెల 19న ఇంటి నుంచి బయటికి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు, బంధువులు వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దాంతో వారు శుక్రవారం ఉదయం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేప ట్టారు. అయితే అంజలి గతంలోనూ రెండుసార్లు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

మరోచోట కాలనీ సూపర్‌వైజర్..

శివప్రసాద్(ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 29: పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన సూపర్‌వైజర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ కేపీఎల్ కాలనీలో పల్లెబోయిన శివప్రసాద్, భార్య పుష్పతో కలిసి నివాసముంటున్నాడు. శివప్రసాద్(35) పంజాగుట్టలోని ఓ కాలనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 27న రోజువారి పనుల కోసం నడుచుకుంటూ బయటకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దాంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నేరేడ్‌మెట్, మార్చి 29: విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా శనివారం వివేకానందపురం 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 7:30 గంటల వరకు వివేకానందపురం, బృందావన్‌కాలనీ, రాఘవేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో, అంబేద్కర్‌నగర్ 11కేవీ పరిధిలో ఉదయం 6:30 నుంచి 7గంటల వరకు మధురానగర్, సైనిక్‌నగర్, శ్రీకాలనీ తదితర ప్రాంతాల్లో, దయానంద్‌నగర్ 11 కేవీ పరిధిలోని మల్లికార్జునగర్, గౌతంనగర్, దయానంద్‌నగర్, ఉత్తమ్‌నగర్ పరిధిలో ఉదయం 8:30 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నారపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో..

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేసి అత్యవసర పనులను నిర్వహిస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 8.30 గంటల వరకు గణేశ్‌నగర్, బాబానగర్,మహలక్ష్మిపురం,సురేందర్‌రెడ్డి నగర్, సప్తగిరి కాలనీ ఫేస్-2, దివ్యానగర్ రోడ్డులో, ఉదయం 8.30 నుంచి 9 గంటల వరకు సప్తగిరి కాలనీ, నారపల్లి వీకర్‌సెక్షన్ కాలనీ, నారపల్లి, రేవతి రైస్‌మిల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వివరించారు.

కాప్రా పరిధిలో...

కాప్రా : సైనిక్‌పురి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ కళ్యాణి గార్డెన్స్ ఫీడర్ పరిధిలో కొత్త సర్వీసు కనెక్షన్లను రిలీజ్ చేయనున్నందు వల్ల హస్తినాపురి, సాయిపురి పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నరేందర్ తెలిపారు. అలాగే 11కేవీ మాణిక్‌సాయి ఫీడర్ కందిగూడ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి 7.30 వరకు మాణిక్‌సాయి ఎంక్లేవ్, భాస్కర్‌రావునగర్, లేక్‌వ్యూ ఎన్‌క్లేవ్ రెసిడెన్సీ ప్రాంతాల్లో, 11కేవీ డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని సైనిక్‌పురి డిఫెన్స్‌కాలనీ, రామాలయం ప్రాంతాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటలవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

రామంతాపూర్ పరిధిలో..

రామంతాపూర్ : విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం హబ్సిగూడ సెక్షన్ స్నేహపురి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు స్నేహపురి వీఎస్టీ కాలనీ, శ్రీనగర్‌కాలనీ, భవానీ నగర్, వీధి నంబర్ 3 నుంచి 5 వరకు, నాచారం మెయిన్ రోడ్డు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్ రాంరెడ్డి తెలిపారు.

ఉప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 7.30 నుంచి 8 గంటల వరకు సరస్వతీనగర్, ఆర్‌టీఏ, ఆఫీస్‌లైన్, మెట్రోషాప్ లైన్, ఎస్‌వీఎం హోటల్, నాగోల్ రోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బి. కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి హెచ్‌ఎండీఏ ఫీడర్ పరిధిలో హెచ్‌ఎండీఏ లేవుట్,ఉప్పల్ భాగయత్ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మంటలంటుకొని వృద్ధురాలు మృతి

మల్కాజిగిరి, మార్చి 29: పూజ గదిలో దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలంటుకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. మచ్చబొల్లారం వాసి రామసీత(74) గురువారం ఇంట్లోని పూజ గదిలో దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు మంటలంటుకున్నాయి. వెంటనే బాత్‌రూంలోకి వెళ్లి ఒంటిపైన నీళ్లు పోసుకుంది. తీవ్రగాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు ఉస్మానియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జల్సాలకు అలవాటు పడి చోరీలు.. ముఠా అరెస్టు

శామీర్‌పేట, మార్చి 29 : చోరీలకు పాల్పడుతున్న ముఠాను శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లాకు చెందిన వ్యవసాయ కూలీలు షేక్ హుస్సేన్, షేక్ ఖయ్యూమ్, షేక్ నయీం, షేక్ మహ్మద్,షేక్ రహీం జల్సాలకు అలవాటు పడ్డారు. డబ్బులు సులభంగా సంపాదించేందుకు చోరీలను ఎంచుకున్నారు. వ్యవసాయ బావుల వద్ద మోటర్ల వైర్లు, బోర్లను ఆపి ఉంచిన వాహనాల బ్యాటరీలు, కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లల్లోని ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సామగ్రి, ఆలయాల్లోని హుండీలను దొంగలించి.. వాటిని స్క్రాప్‌లో విక్రయించి.. వచ్చిన డబ్బుతో జల్సాలు చేశారు. వరుసగా జరుగుతున్న ఈ నేరాలతో అప్రమత్తమైన పోలీసులు నిఘా పెంచి, తనిఖీలు చేపట్టారు. శుక్రవారం పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా.. ఉప్పర్‌పల్లి శివారులోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై ఒకఆటోలో కొంతమంది వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా.. పట్టుకుని విచారించారు. సైబరాబాద్ పరిధిలో ఈ ముఠా దాదాపు 18 దొంగతనాలు చేసిందని, వాటిలో శామీర్‌పేట పరిధిలోనే 6 చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారు. నిందితుల వద్దనుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, డీఐ నర్సింహరావు అభినందించారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

రామంతాపూర్, మార్చి 29 : తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఉప్పల్, చిలుకానగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న శరత్ హాజరై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున, సీనియర్ నాయకులు పబ్బతి శేఖర్‌రెడ్డి, ఉప్పల్ అధ్యక్షుడు బజారు హేమంత్‌గౌడ్, అనిల్, శివ, సాయి, మనోజ్, ఇమామ్, రమేశ్, డాక్టర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి : టీడీపీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మిగడ్డలో ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేఆర్ కాలనీలో పార్టీ జెండాను అవిష్క రించారు.

చిలుకానగర్‌లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగుర వేసిన నాయకులు

నాగారంలో ఎన్‌టీఆర్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

పేదల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం

మేడ్చల్ కలెక్టరేట్ : తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమం కోసం పుట్టిందని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగారం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు జంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు ఉమాశంకర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, శివాజీ, రంగారావు, కోటేశ్వర్‌రావు, ఆంజనేయులు, శంకర్‌గౌడ్, ధన్‌రాజు, బ్రహ్మం, వెంకటరెడ్డి, రఘు పాల్గొన్నారు.

కళ్యాణికి ఎంజీయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 29: నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఐఆర్ కళ్యాణి డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ అలువాల రవి పర్యవేక్షణలో 'ఎ స్టడీ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ బిహేవియర్ ఆఫ్ టీచర్స్ ఫ్రమ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ హైదరాబాద్, తెలంగాణ స్టేట్'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి కళ్యాణి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఏఎంఎస్ స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేటిక్స్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం అభినందించారు.

సగర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, మార్చి 29 : సగర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత స గర మహాసభ అధ్యక్షుడు శెనిశెట్టి విజయేంద్రసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం సాయంత్రం చిక్కడపల్లిలో అఖిల భారత సగర మహాసభ ఆధ్వర్యంలో సమావేశంలో మహాసభ ప్రధాన కార్యదర్శి హనుమంత్ సాగర్, కోశాధికారి పార్థసారథితో కలిసి విజయేంద్ర సాగర్ మాట్లాడారు. మహాసభలో కొందరు గిట్టనివారు మార్చి 24న కార్యవర్గం అనుమతి లేకుండా సమావేశం నిర్వహించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడాన్ని ఖండించారు. ఈ విధంగా కార్యవర్గం అనుమతి లేకుండా సమావేశం నిర్వహించి కుల ప్రతిష్టను దిగజార్చిన వారిపై చట్టపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రాజేశ్ సాగర్, శ్యాం సాగర్, శ్రీనివాస్ సాగర్, విజయకుమార్ సాగర్, సుధాకర్ సాగర్, నర్సింగరావు సాగర్, మంజుల పాల్గొన్నారు.

వచ్చే నెల 4న సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

హయత్‌నగర్, మార్చి 29 : ఏప్రిల్ 4న హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో సీతారామ చంద్రస్వామి, షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు.